క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అయినవిల్లి: మండలంలోని సిరిపల్లి నుంచి అనాతవరం ఆర్అండ్బీ రహదారిలో సోమవారం విద్యుత్ స్తంభాలు మారుస్తున్నామని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ ఆదివారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పనుల నిమిత్తం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ కె.జగన్నాథపురం ఫీడర్ పరిధిలోని 11కేవీ లైన్ విద్యుత్ నిలుపుదల చేస్తామన్నారు. మాగాం, జోగిరాజుపాలెం, కె.జగన్నాథపురం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అన్నసమారాధనకు రూ.11 వేల విరాళం


స్వామి చిత్రపటాన్ని, లడ్డూను నాగ సూర్యకాంతానికి అందిస్తున్న ఆలయ చైర్మన్, ఈఓలు

మామిడికుదురు: అప్పనపల్లిలో వేంచేసిన బాలబాలాజీ స్వామి వారి ఆలయంలో నిర్వహించే అన్నదానానికి అమలాపురానికి చెందిన కోరుప్రోలు సత్యశ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి నాగ సూర్యకాంతం రూ.11,116 ఆదివారం విరాళం అందజేశారు. మార్చి 12న పుట్టినరోజును పురస్కరించుకుని ప్రతి ఏటా స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్కు విరాళంగా అందించారని ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఈఓ ఎంకేటీ నాగవరప్రసాద్ చెప్పారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, లడ్డూ ప్రసాదాన్ని నాగ సూర్యకాంతానికి అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీను, కొమ్ముల సూరిబాబు, బత్తుల విజయ గంగారత్నం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండరామ వార్షికోత్సవం


మాచవరంలో స్వామిని దర్శించుకుంటున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

అంబాజీపేట: మాచవరం శివారు చప్పిడివారిపాలెంలో వేంచేసిన కోదండరామ స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కలశారాధన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్నసమారాధ చేపట్టారు. స్వామి వారిని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, నాయకులు విత్తనాల శేఖర్, ర్యాలి శ్రీనివాస్ వడయార్ తదితరులు దర్శించుకున్నారు.

అనారోగ్య బాధితుడికి చేయూత


రావులపాలెంలో బాధితుడికి సాయం అందజేస్తున్న సభ్యులు

రావులపాలెం: కొంతకాలంగా కిడ్నీ, లివర్ వ్యాధితో బాధపడుతున్న బాధితుడికి స్థానిక కాశీఅన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామానికి చెందిన 19 సంవత్సరాల వయసు కలిగిన కామిశెట్టి ఆది సత్యనారాయణ కొన్ని రోజులుగా కిడ్నీ, లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు బాధితుడు తాతయ్యను సేవా సమితి కార్యాలయం వద్దకు పిలిచి ఆదివారం రూ.15 వేల నగదు సాయం, వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు.

కుంగ్‌ఫూ విద్యార్థుల ప్రతిభ


కుంగ్‌ఫూ కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న పాపారావు

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కుంగ్‌ఫూ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు. ఇటీవల విజయవాడలో జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలు జరిగాయి. మార్షల్ ఆర్ట్స్ జిల్లా అధ్యక్షుడు టి.అబ్బులు ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని అవార్డులు సాధించారు. ఆ విద్యార్థులను మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు అభినందించారు. బాలికలందరూ చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని ఆకాంక్షించారు.


కొత్తపేట ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి


సఖినేటిపల్లిలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు


మలికిపురంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు


ముక్తేశ్వరం సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుతున్న పార్టీ నాయకులు

రాష్ట్ర చరిత్రను తిరగరాసిన ఘట్టమది

- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- జెండాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, చిట్టిబాబు
- ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెల పంపిణీ


నగరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

కొత్తపేట: రాష్ట్ర చరిత్రను తిరగరాసే విధంగా కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, రాష్ట్రం ప్రగతి పథం ప్రధాన అజెండాగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని, ఆ విధంగానే ఈ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపేట పాతబస్టాండ్ సెంటర్‌లో మాజీ సీఎం వైఎస్సార్ విగ్రహానికి జగ్గిరెడ్డి, పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడే వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, పేదలకు పాలు, పండ్లు, రొట్టెలు, పోషకాహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన వైఎస్సార్‌సీపీ ఇంతింతై వటుడింతై అన్న రీతిలో తిరుగులేని రాజకీయ శక్తిగా అవతరించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు, ఇతర పథకాలను అమలు చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక సుపరిపాలనతో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. మరలా అంతకు మించిన ఓట్లతో అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్‌పై ఎంతో నమ్మకంతో 13 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర పార్టీ నాయకుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, మండల పార్టీ కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, జిల్లా సాంస్కృతిక విభాగం చైర్మన్ ఎస్.ఉషారాణి, సర్పంచ్‌లు రెడ్డి చంటి, సాగి బంగార్రాజు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌లు ముసునూరి వెంకటేశ్వరరావు, మట్టపర్తి వెంకట్రావు, నామాడి రాజారత్నం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావులపాలెంలో..

రావులపాలెం: వైఎస్సార్ సీపీ ఆవిర్భవించి 12 వసంతాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం రావులపాలెంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక సెంటర్‌లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి, మాజీ మంత్రి కళా వెంకట్రావు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. అలాగే కేకు కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పార్టీ ఏర్పాటు చేసి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సమష్టి కృషితో అవినీతి రహిత పాలన సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, సర్పంచులు దొమ్మేటి అర్జునరావు, సబ్బితి మోహనరావు, తమ్మన శ్రీను, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, పితాని రాంబాబు, మట్టా బాబ్జీ, అడపా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్‌సీపీ

అంబాజీపేట: వైఎస్సార్ సీపీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి, పార్టీ ఆవిర్భావం నుంచి ఒకే ఒక్కడిగా సీఎం జగన్ అంచెలంచెలుగా ఎదిగి ప్రజా నాయకుడిగా దేశంలో గుర్తింపు పొందారని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పీకే రావు, నాయకుడు కొండేటి వికాస్‌బాబు అన్నారు. మాచవరం పీకే రావు గొడౌన్ వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబాజీపేట బస్టాండ్ ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం స్త్రీల ఆస్పత్రి వద్ద రోగులకు పండ్లు, రొట్టె, పళ్లను పంపిణీ చేశారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఉభయగోదావరి జిల్లాల గ్రీవెన్స్ సెల్ జోనల్ ఇన్‌చార్జి పేరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు కొర్లపాటి కోటబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఎంపీటీసీ మట్టా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో...

మామిడికుదురు: బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. నగరంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము ఆధ్వర్యంలో ఆదివారం జెడ్పీ హైస్కూల్ వద్ద ఉన్న దివంగత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళ్లర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు కేకును కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మొగలికుదురులో అనాథ్రశమంలో ఉన్నవారికి పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పనపల్లి దేవస్థానం చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు కటకంశెట్టి ఆదిత్య, జక్కంపూడి వాసు, తులా వాసు, జాలెం అనూషా, కృష్ణారావు, నల్లి దుర్గాప్రసాద్, కొప్పిశెట్టి హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.


రావులపాలెంలో పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

సఖినేటిపల్లిలో..

సఖినేటిపల్లి: రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ పనిచేస్తోందని ఎంపీపీ వీరా మల్లిబాబు అన్నారు. ఆదివారం సఖినేటిపల్లి మూడుతూములు సెంటర్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. మండల పార్టీ కేడర్ ఏర్పాటు చేసిన కేక్‌ను సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ-1 రాపాక దీవెనకుమారి, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లి ప్రేమానందం కలిసి కట్ చేశారు. ఎంపీపీ ముఖ్య అతిథిగా మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు చేరువయ్యాయన్నారు. మండల కో ఆప్షన్ మెంబర్ బళ్ల నోబుల్ ప్రభాకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు రుద్రరాజు రంగరాజు, ఎంపీటీసీలు నల్లి రత్నకుమార్, కట్టా వెంకాయమ్మ, నాయకులు ఈద రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కోరుకుంటున్న విధంగా ప్రభుత్వ పాలన

రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్న రీతిలో సీఎం జగన్ సారథ్యంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన సాగుతోందని ఆ పార్టీ నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ అన్నారు. ఆదివారం రామేశ్వరంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఎంపీటీసీ దొండపాటి సునీత, గ్రామ సచివాలయ కన్వీనర్లు చెల్లింగి నాగరాజు, ఇళ్ళ శ్రీను, మత్తి నాగమణి, బళ్ళ లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


తాటిపాకలో పార్టీ ఆవిర్భావం సందర్భంగా కేక్ తినిపించుకుంటున్న పార్టీ నాయకులు

మలికిపురంలో..

మలికిపురం: సీఎం జగన్ పేదలకు అమలు చేసిన పథకాలే రానున్న కాలంలో ఆయనను మరోసారి అధికారంలోకి తీసుకువస్తాయని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఆదివారం మలికిపురం సెంటర్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. పార్టీ జెండాను మాజీ వైస్ ఎంపీపీ గెడ్డం తులసీభాస్కరరావు ఆవిష్కరించారు. పార్టీ సీనియర్ నాయకుడు కేఎస్ఎన్ రాజు, చింతా రాజబాబు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ముక్తేశ్వరంలో..

అయినవిల్లి: మండల కేంద్రమైన ముక్తేశ్వరం సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ముక్తేశ్వరంలో సెంటర్‌లో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, మిండగుదిటి శిరీష్, గుత్తుల నాగబాబు, కాశీ వీవీ సత్యనారాయణ, వార లక్ష్మీనారాయణ, కుసుమ సునీల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అయినవిల్లిలోనూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపారు.

రాజోలులో..

రాజోలు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం తాటిపాకలో ఘనంగా నిర్వహించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌ను కట్ చేశారు. ఆమె మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు కృషి అభినందనీయమన్నారు. సూర్యబలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కోటిపల్లి ఏస్తేరు రాణి, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కనపాల బాబురావు, పార్టీ నాయకులు గుబ్బల మనోహర్, బొంతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే చిట్టిబాబు
- నరేంద్రపురంలో గడప గడపకూ..


నరేంద్రపురంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

పి.గన్నవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఇక్కడ అమలు అవుతున్న పథకాలను ఇతర రాష్ట్రాలు అధ్యయనం చేస్తున్నాయని ఆయన వివరించారు. మండలంలోని నరేంద్రపురంలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. మండలశాఖ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు జల్లి శ్రీను, రాయుడు చిన్న, నేలపూడి సత్యనారాయణ, గుత్తుల త్రిమూర్తులు, సత్యనారాయణ తదితరులతో కలసి ఎమ్మెల్యే చిట్టిబాబు ప్రజలను కలుసుకున్నారు. జగన్ పాలనలో చేకూరిన లబ్ధిని కుటుంబాల వారీగా తెలియజేస్తూ పత్రాలను అందజేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగన్‌పై దుష్ట చతుష్టయం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్ కొంబత్తుల ఏసు, నాయకులు బాపూజీ, కొంబత్తుల శేఖర్, ఇళ్ల నాగేశ్వరరావు, కోట నాగేంద్రప్రసాద్, గుత్తుల మధు, కొక్కిరి రవికుమార్, ఎస్.యువరాజు, దొమ్మేటి దుర్గారావు, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌గా పోటీ చేసే దమ్ము వైఎస్సార్ సీపీకే ఉంది

పి.గన్నవరం: ఏ ఎన్నికల్లో అయినా సరే సింగిల్‌గా పోటీ చేసే దమ్ము సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్సార్ సీపీకే ఉందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. స్థానిక అక్విడెక్టు పార్కులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజశేఖరరెడ్డి విగ్రహానికి చిట్టిబాబు పూలమాల వేసి, పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. కేకును కట్ చేసి, కార్యకర్తలకు పంచారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమంలో మడమ తిప్పని సీఎం

- ఎమ్మెల్యే చిట్టిబాబు

అయినవిల్లి: ఎన్నికల్లో ప్రజలకు చెప్పింది చెప్పినట్లుగా సంక్షేమ పథకాలను అమలు చేసి మడమతిప్పని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఆదివారం మండలంలోని నేదునూరు, విలస గామాల్లో మార్చి 18న జరగబోయే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లకు, గృహ సారథులకు, నాయకులకు, కార్యకర్తలకు గృహసారథులు మండల కన్వీనర్ పులిదిండి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందిస్తుంటే ప్రతిపక్షాలు సీఎంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వారిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అనంతరం గృహసారథులకు ఆయన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, వైస్ ఎంపీపీ బయ్యా చినబాబు, సర్పంచులు గుమ్మడి ప్రసాద్, కుసుమ లిల్లీ మంగేష్కర్, గుత్తుల శ్రీరామమూర్తి, కామన కృష్ణమూర్తి, సరిపల్లి కన్నబాబు, మట్టపర్తి వెంకటరమణ, కడలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

అయినవిల్లి: మండలంలోని ముక్తేశ్వరం వృద్ధగౌతమి పాయ వద్ద శ్మశాన వాటికను అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నంబూరి వెంకటరమణరాజు తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పరిశీలించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ కాకర శ్రీను, జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, గిడ్ల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

గ్రీవెన్స్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, ప్రచార కన్వీనర్లకు సన్మానం


మాచవరంలో శ్రీనివాస్, సత్యమోహన్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ దొమ్మేటి, జెడ్పీటీసీ వరలక్ష్మి

అంబాజీపేట: ఇటీవల నియమితులైన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రీవెన్స్ సెల్ జోనల్ ఇన్‌చార్జి పేరి శ్రీనివాస్‌కు, కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ ప్రచార కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్‌లను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మాచవరంలో పార్టీ టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ సభ్యుడు పీకే రావు గొడౌన్ వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజుల ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కొర్లపాటి కోటబాబు, నాయకులు కొండేటి వికాస్‌బాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు, ఉందుర్తి నాగబాబు, సూదా బత్తుల రాము, మట్టపర్తి యజ్ఞశ్రీ, కుడుపూడి సత్తిబాబు, మైలా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

కొత్తపేట: సీఎం జగన్ అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని అవిడిలో టీడీపీ వార్డు సభ్యుడిగా పోటీ చేసిన కుసుమే రాజు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కుసుమే అంబేశ్వరరావు, కరుపోతు బాబ్జి తదితరులు టీడీపీకి స్వస్తి చెప్పి ఆదివారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు వేసి, పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నామాడి రాజారత్నం, సచివాలయ కన్వీనర్ మాగాపు రవికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సఖిలే రాజశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు నేతల రామ్మోహన్, కరుపోతు పల్లపురాజు, కుసుమే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి స్నేహితుల సాయం


వెంకటేశ్వరరావుకు సాయం పంపిణీ చేస్తున్న సహచరులు

మలికిపురం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకుంటున్న కేశనపల్లికి చెందిన ముత్యాల వెంకటేశ్వరరావుకు, తనతో కలసి చదివిన స్నేహితులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు కేశనపల్లిలో చదువుకున్న 1993–94 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన వీరంతా కలసి సమకూర్చిన రూ.75 వేలు నగదును వెంకటేశ్వరరావుకు అందజేశారు.

ఆత్మీయ సమ్మేళనం


గురువులతో విద్యార్థుల సమ్మేళనం

ఆత్రేయపురం: స్థానిక మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో 1983–84లో పదోతరగతి, కాలేజీలో కలిసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అదే హైస్కూల్‌లో సమావేశమయ్యారు. సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్న ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఎందరికో ఆదర్శప్రాయమైంది. ఆనాటి విద్యార్థులు తమ మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ విద్యార్థుల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. ఆనాటి ఉపాధ్యాయులు మంతెన ఆనందరాజు, పెద్ద ఆచార్యులు, లక్ష్మీబాయి, సత్యవతి, ప్రిన్సిపాల్ వి.సత్యనారాయణమూర్తి తదితరులు విద్యార్థులతో కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తొలుత స్థానిక మహాత్మాగాంధీ కళాశాల మైదానంలో ప్రారంభ సభ జరిగింది. ఈ సభలో కరస్పాండెంట్, సెక్రటరీ పీఎస్ రాజు పాల్గొని ఆనాటి విద్యార్థుల తీపి జ్ఞాపకాల్లో పాలుపంచుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ సభ వేదికపై గురువులను సన్మానించారు.

అద్దంలా రహదారి


అంబాజీపేట పెద్దవీధిలో అద్దంలా ఉన్న రహదారి

అంబాజీపేట: అధ్వాన స్థితిలో ఉన్న అంబాజీపేట, బోడసకుర్రు రహదారి నేడు అద్దంలా మెరిసిపోతుంది. రూ.3.94 కోట్లతో అంబాజీపేట నుంచి బోడసకుర్రు వంతెన వరకు రహదారికి విస్తరణ పనులు చేపట్టారు. 4/600 కిలోమీటర్ల నుంచి 7/600 వరకు 30 అడుగుల రోడ్డుగా విస్తరించారు. దీనిలో 21 అడుగుల రోడ్డు ఇరువైపులా కలిపి 9 అడుగుల బెర్మ్ కలిపి 30 అడుగుల రోడ్డు ఏర్పాటు చేసినట్లు ఆర్అండ్బీ అధికారులు చెప్పారు. గోతులమయంగా ఉన్న రహదారిని బీటీ రోడ్డు నిర్మించి అభివృద్ధి చేయడంతో ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడికి సన్మానం


ముక్తేశ్వరంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయి శిరీష్‌ని సత్కరిస్తున్న నాయకులు

అయినవిల్లి: వైఎస్సార్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మిండగుదిటి సాయి శిరీష్ నారాయణస్వామిని ఆదివారం పార్టీ నాయకులు ముక్తేశ్వరంలో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గుత్తుల నాగబాబు, మట్టపర్తి వెంకటరమణ, మట్టపర్తి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

శ్రీరామ సప్తాహం ప్రారంభం

ఆలమూరు: మండలంలోని సంధిపూడిలోని రామాలయం వద్ద ఆదివారం శ్రీరామ సప్తాహ తొమ్మిదో మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 12 నుంచి 17 వరకూ నిర్వహించే ఈ సప్తాహంలో కోస్తా జిల్లాల్లో ప్రసిద్ధి గాంచిన భజన కళాకారులు పాల్గొని శ్రావ్యమైన భక్తి కీర్తనలు ఆలపిస్తున్నారు. తొలుత దేవతామూర్తుల విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం పూజలను ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. నిర్వహించిన పవళింపు సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.